# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం: విజయవాడ,

**తేది : 11 డిసెంబర్, 2021.**

టిటిడి యాజమాన్యం అక్కడి ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ (ఎఫ్.ఎం.ఎస్) కార్మికుల సమస్యలను పరిష్కరించకపోగా దౌర్జన్యంగా ఈడ్చుకుంటూ లాక్కుంటూ వెళ్ళి నిర్భంధించడాన్ని, సిఐటియు నాయకులను గృహ నిర్బంధం చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

ఈ కార్మికులంతా వివిధ టిటిడి సత్రాల్లో, వసతి కాంప్లెక్సులలో పని చేస్తున్నారు. సుమారు 20 సంవత్సరాలుగా పని చేస్తున్న ఈ కార్మికులకు టైం స్కేల్ అమలు జరిపి వారి సంక్షేమాన్ని చూడవలసిన టిటిడి యాజమాన్యం నిర్బంధాలతో కార్మికుల నోళ్ళు నొక్కడం గర్హనీయం. గౌరవ ముఖ్యమంత్రి ఇటీవల తిరుపతి సందర్శన సందర్భంగా కార్మికులందరికీ టైం స్కేల్ అమలు చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చినట్లు పత్రికల్లో వచ్చాయి.

ఈ నేపథ్యంలో టిటిడి యాజమాన్యం నిర్బంధ చర్యలను మానుకొని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని టైం స్కేల్ అమలు చేయడం ద్వారా ముఖ్యమంత్రి హామీని గౌరవించాలని సిపిఐ(ఎం) పార్టీ డిమాండ్ చేస్తున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి